పరీక్షల ఫలితాలను వెల్లడిస్తున్న కేయూ పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్, ప్రిన్సిపాల్ జ్యోతి

ఆర్ట్స్ కళాశాల 'డిగ్రీ సెమిస్టర్' ఫలితాల వెల్లడి

హనుమకొండ చౌరస్తా, జనవరి 31 : కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ (స్వయం ప్రతిపత్తి) నవంబర్, డిసెంబర్‌లో నిర్వహించిన బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శుక్రవారం ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి, కేయూ పరీక్షల నియంత్రణాధికారి కట్ల రాజేందర్ విడుదల చేశారు. మొదటి సెమిస్టర్‌లో 43.59 శాతం, మూడో సెమిస్టర్‌లో 58.69 శాతం, ఐదో సెమిస్టర్‌లో 65.04 శాతం మంది, మొత్తం 53.84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్షలు నిర్వహించిన 45 రోజుల్లో ఫలితాలు వెల్లడి చేసినట్లు పేర్కొన్నారు. కేయూ పరీక్షల నియంత్రణాధికారి మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పరీక్ష పత్రాల మూల్యాంకం ఆన్‌లైన్‌లో చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో స్వయం ప్రతిపత్తి గల కాలేజీల్లో పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి సులభతరమవుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పుల్ల రమేశ్, పరీక్షల విభాగం అధికారి గిరిప్రసాద్ పాల్గొన్నారు.

దాడి కేసులో వ్యక్తిపై కేసు నమోదు

మడికొండ, జనవరి 31 : దాడి కేసులో ఓ వ్యక్తిపై మడికొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం.. కాజీపేట శివారు సోమిడికి చెందిన కాయిత జంపయ్యకు చెందిన వ్యవసాయ భూమిలోకి డిసెంబర్ 28న కాయిత కుమార్ అక్రమంగా వచ్చి ఖనీలు పాతి, మొరం పోయిస్తుండగా జంపయ్య అడ్డుకున్నాడు. దీంతో జంపయ్యపై కుమార్ దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. దవాఖానలో చికిత్స పొందుతూ ఈ నెల 28న జంపయ్య మృతి చెందాడు. కుమార్ దాడి చేయడం వల్లే తన తండ్రి మృతి చెందాడని జంపయ్య కుమారుడు అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పాలకేంద్రంలో చోరీ

కాజీపేట, జనవరి 31 : కాజీపేట పట్టణం విష్ణుపురి చౌరస్తా సమీపంలో ఓ పాల (దుకాణం) కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు నగదు ఎత్తుకుపోయిన ఘటన శుక్రవారం జరిగింది. విష్ణుపురి ప్రాంతానికి చెందిన గుడిమల్ల చంద్రశేఖర్ 15 ఏండ్లుగా పాల వ్యాపారం చేస్తున్నాడు. ఎప్పటిలాగే చందర్ షాపును సగం వరకు తెరిచి పెట్టి ఇతర దుకాణాలు, ఇండ్లల్లో పాల ప్యాకెట్లు వేసేందుకు వెళ్లాడు. తిరిగి షాపుకు వచ్చేసరికి కౌంటర్‌లోని రూ.30వేల నగదు మాయమైనట్లు తెలిపాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

BEFORE THE CO-OPERATIVE TRIBUNAL AT WARANGAL.

I.A No. 73 of 2024
C.T.A No.7 of 2024

Between
Sahakarnagar Co-operative Housing Society Ltd, Warangal through its President M.Sri Ram Reddy .
...Appellant

AND

Joint Registrar/District Co-operative Office, Hanamkonda District & Others
...Respondents

To,
1.B.Ramadevi W/o Prakash Reddy, Aged about 55 years, Occ: Housewife, R/o:-H.No 1-9-1130, Sahakarnagar, Hunter Road, Hanamkonda.
2. A.Chandrashekar S/o Mahadev Aged about 66 years, Occ: Retired Employee, R/o H.No 1-9-1129/1, Sahakarnagar Colony, Hunter road, Hanamkonda.

NOTICE

Take Notice that above named appellant has filed petition under Order I Rule 10 CPC to implead you as respondents in the appeal CTA 7/2024 on the file of this Tribunal vide I.A No.73 of 2024 in CTA 7/2024 and the Hon'ble Tribunal has fixed date i.e 19-02-2025 for your appearance in person or through an Advocate. Copy of the Petition can be obtained from the Office of Tribunal on your appearance on 19-02-2025 and failing your appearance on said date, the proceedings would proceed as per law.

BHAGWANDAS MANDHANI,
By Order ADVOCATE FOR APPELLANT.

ఇంటర్ ప్రాక్టికల్స్‌లో సీసీ కెమెరాలు వద్దు

హనుమకొండ చౌరస్తా, జనవరి 31 : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ప్రైవేట్ జూనియర్ కాలేజీ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ నిబంధన ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్స్‌లో లేదన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- ఎకో టూరిజం పార్కు కోసం స్థలం ఎంపికపై సమావేశం

కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, జనవరి 31 : కుడా ప్రతిపాదించిన ఎకో టూరిజం పార్క్ ఏర్పాటుకు ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్టల్లో స్థలం ఎంపిక పనులను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కుడా ప్రతిపాదించిన ఎకో టూరిజం పార్కు కోసం అటవీ, రెవెన్యూ, కుడా అధికారులతో కలిసి స్థలాన్ని ఎంపిక చేయాలని సూచించారు. పార్కు ఏర్పాటైతే ప్రజలకు, పిల్లలకు సంబంధించి కార్యక్రమాలు, హాట్ బెలూన్స్, వాటర్ స్పోర్ట్స్, రకరకాల పక్షులను చూడొచ్చన్నారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేశ్, కుడా సీపీవో అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి అధికారికి ఉద్యోగ విరమణ తప్పనిసరి..

ప్రతి అధికారికి ఉద్యోగ విరమణ తప్పనిసరని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో గృహ నిర్మాణ శాఖ ఈఈ దోర్నాల రాజేందర్ ఉద్యోగ విరమణ వేడుక నిర్వహించారు. రాష్ట్ర టీజీవో ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు మరళీధర్‌రెడ్డి, డీఆర్వో గణేశ్, డీఆర్డీవో శ్రీను, జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, జడ్పీ సీఈవో విద్యాలత పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో న్యాయసేవలు

మాట్లాడుతున్న న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమాదేశ్ పాండే

వరంగల్ లీగల్, జనవరి 31 : సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాలకు చట్టపరమైన సహాయం అందించే లక్ష్యంతో బాలలకు లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి క్షమాదేశ్ పాండే అన్నారు. శుక్రవారం జిల్లా బాల రక్షా భవన్‌లో జువైనల్ కోర్టు న్యాయమూర్తి ఎండీ ఫరీహ అహ్మద్‌తో కలిసి లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభించారు. జువైనల్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ.. బాలలు, తల్లిదండ్రులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జువైనల్ బోర్డు సభ్యులు మేరుగు సుభాష్, డాక్టర్ గోపికారాణి, డీపీవోలు రమణమూర్తి, రాధారెడ్డి, పీపీ రచిత, డీసీపీవో ప్రవీణ్ పాల్గొన్నారు.

డిస్నీల్యాండ్‌లో క్రీడోత్సవాలు

క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

దామెర, జనవరి 31 : మండలంలోని ఓగులాపురం సమీపంలోని డిస్నీల్యాండ్ ఈ-ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం మాట్లాడుతూ.. పాఠశాల నుంచి ఎంతో మంది విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణిస్తున్నారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చాటాలన్నారు.

ఓపెన్ కాని మీ సేవ పోర్టల్

పేరుకుపోతున్న కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు

పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో ఖాళీగా కూర్చున్న రెవెన్యూ సిబ్బంది

కమలాపూర్, జనవరి 31: తహసీల్దార్ కార్యాలయంలో మీ సేవ పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పేరుకుపోతున్నాయి. వారం రోజులుగా పోర్టల్ తెరుచుకోకపోవడం, సర్వర్ డౌన్ అవుతుండడంతో ఉన్నత విద్య, ఉపాధి కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వందల సంఖ్యలో కుల, నివాస, ఆదాయ పత్రాలు తహసీల్దార్ కార్యాలయంలో పేరుకుపోతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోర్టల్ ఎప్పుడు ఓపెన్ అవుతుందోనని రెవెన్యూ అధికారులు వేచి చూస్తున్నారు. మీ సేవ పోర్టల్ ఓపెన్ అయ్యేలా చూడాలని విద్యార్థులు వేడుకుంటున్నారు.

మాదిగ రాజకీయ పోరాట సమితి మండలాధ్యక్షుడిగా క్రాంతి

ఎల్కతుర్తి, జనవరి 31 : తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి మండలాధ్యక్షుడిగా మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన బొంకూరి క్రాంతిని జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సమ్మయ్య నియమించారు. టీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల విల్సన్ ఎల్కతుర్తిలో జరిగిన సమావేశంలో అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజసాహెబ్, ఎడ్ల ఉపేందర్, చిలుముల వినోద్, మైస శ్రీకాంత్, అలకొండ బాలు, మైస ప్రశాంత్, చిలుముల ప్రమోద్, నరేశ్, బొంకూరి ప్రభాకర్, అరుణ్ పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడంపై హర్షం

పరకాల, జనవరి 31 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్, కోగిల రవి, రామంచ రాజేందర్, ఇనుముల కృష్ణ, కొయ్యడ విష్ణు, మడికొండ సంపత్, ప్రమోద్ పాల్గొన్నారు.

మోదీ పాలనలో ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం

హనుమకొండ, జనవరి 31 : ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ రంగానికి పెద్ద పీట వేస్తున్నారని అసిస్టెంట్ ప్రొఫెసర్ వీరస్వామి విమర్శించారు. శుక్రవారం బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ మూలంగా పేద, ధనిక వర్గాల మధ్య తారతమ్యాలు మరింత పెరుగుతున్నాయన్నారు. దేశ రాజకీయాలను కార్పొరేట్ సంస్థలు శాసిస్తున్నాయన్నారు. బ్యాంకింగ్, ఎల్ఐసీ, రక్షణ రంగం, తపాలా, రవాణా, ఎయిర్‌వేస్, పరిశ్రమలను నిర్వీర్యం చేశారన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేశ్, కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి, భాషబోయిన సంతోష్ పాల్గొన్నారు.

సత్ప్రవర్తనపై వేసవి సెలవుల్లో పిల్లలకు శిక్షణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 31 : పిల్లలకు సత్ప్రవర్తనపై వేసవి సెలవుల్లో పిల్లలకు శిక్షణ అందించనున్నట్లు సన్మార్గం సత్‌ప్రవర్తన శిక్షణ నిర్వాహకులు కుసుమ శ్రీనివాస్, కొలనుపాక సుమన్‌శాస్త్రి తెలిపారు. ఏప్రిల్ 20 వరకు అడ్మిషన్లు కొనసాగుతాయని, హనుమకొండ యాదవనగర్‌లోని ప్రోగ్రెస్ హైస్కూల్‌లో శిక్షణ తరగతులు మే 2వ తేదీ నుంచి జూన్ 11 వరకు ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. 10 నుంచి 14 సంవత్సరాల మగ పిల్లలకు మాత్రమే శిక్షణ ఇస్తామని, వివరాలకు 9849267993, 9908443451 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

సభ్యులు సంఘం అభివృద్ధికి పాటుపడాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, జనవరి 31 : సభ్యులు ఒక తాటిపై నడిచి సంఘం అభివృద్ధికి పాటుపడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేట పట్టణం బాపూజీనగర్ పోచమ్మ గుడి ఆవరణలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మర్యాల కృష్ణ , బండి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, దాస్యం వేర్వేరుగా హాజరయ్యారు. కార్పొరేటర్ సంకు నర్సింగరావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, సంఘం కోశాధికారి పప్పుల గోవర్ధన్, తండమల్ల వేణు, సీహెచ్ కొమ్మాలు, కందారి రాజమౌళి, కొండ్ర నర్సింగరావు, సిరిల్ లారెన్స్, మైలారం శంకర్ పాల్గొన్నారు.

చారిత్రక కట్టడాల సందర్శనతో విజ్ఞానం

శాయంపేట, జనవరి 31 : చారిత్రాత్మక కట్టడాలను విద్యార్థులు సందర్శించడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని శాయంపేట మహాత్మా జ్యోతిబా పూలే బాలురు గురుకుల ప్రిన్సిపాల్ రేవతి అన్నారు. శుక్రవారం ఆ పాఠశాల విద్యార్థులు రామప్ప, లక్నవరం వెళ్లారు. రామప్ప దేవాలయాన్ని సందర్శించి, లక్నవరం చేరుకుని చెరువులో బోటింగ్ చేశారు.

50 లీటర్ల గుడుంబా పట్టివేత

శాయంపేట, జనవరి 31 : అక్రమంగా గుడుంబాను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై జక్కుల పరమేశ్ శుక్రవారం తెలిపారు. కొప్పుల గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పోలీసులకు ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా యూరియా సంచులతో కనిపించారు. పోలీసులు సంచులను తనిఖీ చేయగా, అందులో 50 లీటర్ల గుడుంబా లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు.

ఎంపీడీవోకు వినతి

శాయంపేట, జనవరి 31 : శాయంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై రీ సర్వే చేయాలని గ్రామస్తులు ఎంపీడీవో ఫణిచంద్రకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ అర్హుల జాబితాలో విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఉన్న వారి పేర్లు కూడా ఉన్నాయన్నారు. రీసర్వే చేసి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

హసన్‌పర్తి, జనవరి 31 : మండలంలోని ముచ్చర్లలో గద్దర్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజేశ్, శ్రవణ్, నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

హసన్‌పర్తి, జనవరి 31 : మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో ఉపాధి హామీ ఉద్యోగులు మండలకేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి, ఈసీ రాంచంద్రం, సీవోలు గురుచరణ్ సింగ్, రాజేశ్వరి పాల్గొన్నారు.

వ్యవసాయేతర భూముల్లో సౌరశక్తి ప్లాంట్లు

హనుమకొండ, జనవరి 31 : రైతులు ఆర్థికంగా బలపడేందుకు తమ బంజరు, వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో సౌర శక్తి పాంట్లను ఏర్పాటు చేసుకొని ఆదాయం పొందవచ్చని హనుమకొండ సర్కిల్ ఎస్ఈ వెంకటరమణ స్పష్టం చేశారు. టీజీ రెడ్కో రైతులు, అర్హత గల లబ్ధిదారుల నుంచి సోలార్ ప్లాంట్ పెట్టుకోనేందుకు ఆసక్తి ఉన్న వారు ముందుకు రావాలని తెలిపారు. 4000 ఎండబ్ల్యూ సోలార్ ప్లాంట్లను రైతులు, వ్యవసాయ ఉత్పత్తి సంఘాలు, రైతు సమూహాలు, నీటి వినియోగదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాలు, పంచాయతీలు, గ్రామ సంస్థలు, మండల సమాఖ్యలు, డెవలపర్లు (రైతుల భూమి లీజు ఒప్పందం ద్వారా) ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు దగ్గర భూములుంటే ఖర్చు తగ్గుతుందని, 500 కిలోవాట్స్ నుంచి 2 ఎండబ్ల్యూ వరకు ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చని, ఒక మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేయడానికి 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు. టీజీ ఎన్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టీజీఈఆర్‌సీ) నిర్ణయించిన టారిఫ్ ప్రకారం ప్లాంట్ల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేస్తుందన్నారు. దీంతో 25 సంవత్సరాల పాటు రైతులు నిలకడైన ఆదాయం పొందవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలు, దరఖాస్తు చేసుకొనేందుకు www.tgredco.telangana.gov.in వెబ్ సైట్‌లో లాగిన్ కావాలన్నారు. దరఖాస్తు చేసుకొనేందుకు ఫిబ్రవరి 22వ తేదీ చివరి గడువు అని అన్నారు. 6304903933, 9000550974 నంబర్లలో సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

కాజీపేట, జనవరి 31 : గొర్ల, మేకల పెంపకందారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. కాజీపేటలోని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం కార్యాలయంలో శుక్రవారం సమావేశం జరిగింది. 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వేర్వురుగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2లక్షల నగదు బదిలీ చేస్తామన్నారని, ఏడాది దాటినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు వేల్పుల రమేశ్, కార్తీక్, భాషబోయిన కుమార్, దాసరి రవీందర్, జంపాల రమేశ్, తొట్టె మల్లేశం, సంతోష్, రాము, కర్ణాకర్ పాల్గొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

హనుమకొండ చౌరస్తా, జనవరి 31 : కాకతీయ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టుల గురించి నిర్ణయం చేయకపోవడం వల్ల నిరుద్యోగ యువతకు నష్టం జరుగుతున్నదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి విమర్శించారు. రాష్ట్రంలో 2,878 ప్రొఫెసర్ పోస్టులు ఉంటే ప్రస్తుతం 753 మాత్రమే పని చేస్తున్నారని, మిగతా 2,125 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. 1,170 మంది ప్రొఫెసర్లు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తుంటే వారిని ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదన్నారు. డీవైఎఫ్ఐ నాయకులు చిరంజీవి, కరుణాకర్, సంతోష్, వర్ధన్, రాకేశ్, అనిల్, మహేశ్ పాల్గొన్నారు.

గొల్ల,కురుమలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదగాలి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై పరమేశ్, పశు వైద్యాధికారి సునీల్

శాయంపేట, జనవరి 31 : గొల్ల, కురుమలు రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ముందుండాలని ఎస్సై జక్కుల పరమేశ్, పశు వైద్యాధికారి సునీల్ అన్నారు. గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం క్యాలెండర్‌ను సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోటు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గొర్లు, మేకలకు సీజన్ వారీగా వస్తున్న రోగాలపై కాపర్లు డాక్టర్‌ను సంప్రదించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గొర్లు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ.. గొల్ల, కురుమలకు ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే రూ.2లక్షల నగదు బదిలీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఇపడు కట్టిన డీడీలను వాపసు చేసి గొర్ల కాపరులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కడారి నర్సయ్య, గాజు దేవేందర్ పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ సహజం

ఎస్సై గోవర్ధన్‌ను సన్మానిస్తున్న డీసీపీ రవీందర్, ఏసీపీ సతీశ్‌బాబు

ఆత్మకూరు, జనవరి 31 : సమాజంలో ప్రతి ఉద్యోగికి విరమణ సహజమేనని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. గురువారం రాత్రి ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తంగెళ్ల గోవర్ధన్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 41 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించిన ఎస్సై గోవర్ధన్ సేవలు అభినందనీయమన్నారు. అనంతరం డీసీపీ రవీందర్, ఏసీపీ సతీశ్‌బాబు, పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు గోవర్ధన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సీఐలు సంతోష్‌కుమార్, క్రాంతికుమార్, ఎస్సైలు తిరుపతి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

వీధి బాలల వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న అనితారెడ్డి

హనుమకొండ, జనవరి 31 : వీధి బాలల వ్యవస్థను రూపుమాపడం అందరి బాధ్యత అని వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్, కేయూ పాలకమండలి సభ్యురాలు అనితారెడ్డి అన్నారు. జనవరి 31న అంతర్జాతీయ వీధి పిల్లల దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమకొండలోని వీధి బాలురు, అనాథలు, డ్రాపవుట్ పిల్లల కోసం నిర్వహిస్తున్న అర్బన్ డిప్రవడ్ రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, స్టేషనరీ, పండ్లు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి దీప, టీచర్లు శ్రీనివాస్, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

పృథ్వీ అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
నమోదిత & కార్పొరేట్ కార్యాలయం: డి.నం.1-55, 4వ అంతస్తు, "రాజ ప్రాసాదము", వింగ్ -I, మసీదు బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. CIN: U67120TG2007PLC053327
టెలి: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301, ఇ మెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

M/s. MSR మెగా బయో పవర్ లిమిటెడ్ యొక్క భాతాలో సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు సీల్డు టెండర్లు-సహిత-వేలం కోరుతూ ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన (రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

M/s. MSR మెగా బయో పవర్ లిమిటెడ్ నుండి 31.12.2024 **నాటికి రూ. 136,93,07,939/- (ఒక వంద ముప్పై ఆరు కోట్ల తొంబై మూడు లక్షల ఏడు వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి చెల్లి మరియు వ్యయాలతో **M/s. పృథ్వి అస్సెట్ లీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్** (PARAS)కు బకాయి రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీ, సమయం మరియు ప్రదేశంలో **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన సీల్డు టెండర్లు- సహిత -వేలం విధానం ద్వారా SARFAESI చట్టంలోని నిబంధనల క్రింద దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు విక్రయించబడతాయని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.

స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

బాటం నం.1

రిజర్వు ధర Rs.1,80,00,000/- **బయానా డిపాజిట్: Rs.18,00,000/-**

ఎమ్.వసంతకు చెందిన, సబేదారి (హంటర్ రోడ్), హన్మకొండ, వరంగల్ జిల్లా, వద్ద గల సర్వే నెం.1005 విస్తీర్ణం 500.55 చ.గజాలు, ఖాళీ భూమి MPL No.1-7-65 (కొత్తది), 1/685/1 (పాతది), తూర్పు: 15' వెడల్పు రోడ్, పడమర: బిలీకీజ్ బేగం ప్లాట్, ఉత్తరం: అబ్దీద జహాన్ ఇల్లు, దక్షిణం: రోడ్.

బాటం నం.2

రిజర్వు ధర Rs.2,75,00,000/- **బయానా డిపాజిట్: Rs.